ఆ ఊరు -

ఇప్పుడిప్పుడే నాగరికతా లక్షణాల్ని ఎరువు తెచ్చుకుంటున్న అందమైన ఊరు....

ఆ ఊళ్ళో మాధవరావు గారంటే అందరికీ అభిమానమూ వుంది, ఆయన మాటంటే మరెంతో గౌరవమూ వుంది చెప్పుకోతగినంత ఆస్తి లేకపోయినా - అందరి మెప్పూ పొందగలిగే మంచితనం ఆయనలో వుంది. ఎవరికైనా సహాలు చేయగల సాంప్రదాయం కూడా వుంది! అన్నింటిని మించి శ్రీరామచంద్రుడంటే ఎనలేని భక్తి వుంది. అందుకే ఆ ఊళ్ళో-చెరువుగట్టు పక్కనే రామాలయాన్ని కట్టించారు ఆయన.

మాధవరావుగారమ్మాయి వసుంధరను కూడా ఎంతో అభిమానంతోటీ, గౌరవంతోటీ చూస్తారు అక్కడి వారంతా.

ఆ ఊళ్ళో తెల వారి చాలా సేపయింది.


మబ్బుల దుప్పటీ కప్పుకున్న శీతాకాలం సూర్యుడు ఆకాశంలో ఆవలిస్తూ అడుగులు వేస్తున్నాడు. మబ్బును విడిచే వేడికిరణాలు 'తన లేత బుగ్గల్ని ఎక్కడ చురుక్కుమనిపిస్తాయో' అన్నంత భయంతో — వడివడిగా అడుగులు వేస్తోంది వసుంధర.

అదే రామాలయం!... ఆ ఊరి ప్రజలందరికీ దేవాలయం. అందులో అందమైన విగ్రహాలు. పాలరాతిని చెక్కి మూర్తిమంతం చేసిన అపురూప విగ్రహాలవి!...సీతారాములూ — ఆ పక్కనే, అన్నదమ్ముల అన్యోన్యతకు అర్థం చెప్పే లక్ష్మణస్వామీ — వారి పాదాల చెంత, సేవా తత్పరతకు భాష్యం చెప్పే పరమభక్త శిఖామణి ఆంజనేయస్వామి!

ప్రతిరోజూ ఉదయం — తమ దొడ్లో పొగడపువ్వులన్నీకోసి మాలకట్టి—సీతారాముల్ని అలంకరించటం వసుంధరకు అలవాటు· ఆ తర్వాత చెరువులో నీళ్ళు ముంచుకుని ఇంటికి వస్తుంది ...

ఆ రోజు కూడా మామూలుగా పూలదండల్ని బిందెలో వేసుకుని చల్లగా వున్న లేత ఎండలో- వడివడిగా నడుస్తూ- రామాలయం చేరుకుంది వసుంధర.

సాధారణంగా సాయంత్రపు సమయంలో తప్ప- ఉదయం పూట ఎవరూ గుడికిరారు. ఆ చల్లని వాతావరణంలో అక్కడ యెంతో ప్రశాంతత కనిపిస్తుంది ఆమెకు.




బిందెలో వున్న పూలమాలల్నితీసి- సీతారాముల విగ్రహాలకు అలంకరించింది. రెండు చేతులు జోడించి- భక్తి పారవశ్యంతో శ్రీరామచంద్రుడికి నమస్కరించింది. ఆ క్షణాన- ఎందుకో ఆమె కళ్ళు చెమర్చి- మనసు ఉద్వేగంతో ఊగిపోయింది.

"నమస్కారం వసుంధరాదేవిగారూ!"

పిలుపు విని- భయం లాంటి తత్తరపాటుతో వెనక్కి తిరిగి చూసింది. అక్కడ, చిరునవ్వుతో చంద్రదన్న నిలబడి వున్నాడు. ఆరడుగుల ఆజానుబాహువు. అమాయకంగా కనిపించే కళ్ళు. విరిసీ విరియని పువ్వులా... అతని పెదవులపైన నవ్వు...!

"శ్రీరామచంద్రుడే తనను కరుణించటానికి ఇలా రాలేదు కదా?" అని క్షణంపాటు పులకరింతో, విభ్రాంతో తెలియని స్థితిలో అలాగే చూస్తుండిపోయింది వసుంధర.

"నేనే వసూ! చంద్రాన్ని!" తనను తాను మళ్ళీ పరిచయం చేసుకున్నాడు.

అప్పటికి వాస్తవానికొచ్చింది వసుంధర.

"నువ్వా చంద్రం! ఎంత ఎదిగిపోయావ్? ఎవరో అనుకుని ఎంత భయపడ్డానో తెలుసా?" అతని వైపు చూస్తూ అన్నది.

"ఇంత పెద దానివైనా, ఇంకా భయం పోలేదన్నమాట!" వ్యవేశాడు చంద్రం.

"అది సరేగానీ, ఎప్పుడొచ్చావ్? అసలు ఇప్పుడెక్కడ వుంటున్నావ్? చదువైపోయిందా?" గబగబా అడిగింది అతన్నిగురించి అన్నీ తెలుసుకోవాలనే ఆతృత దాగివుంది ఆ ప్రశ్నలో.

"రాత్రే వచ్చాను! చదువైపోయింది, ఇక వుద్యోగం చెయ్యటమే తరువాయి. అదికూడా

తారల ఫొటోలు

శ్రీదేవి., జయసుధ., జయప్రద, జయమాలిని, సుజాత., మాధవి., ప్రభ., కవిత, ఎయన్నార్, ఎన్టీఆర్., శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు, మోహన్‌బాబు, కమలహాసన్, చిరంజీవి,
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి 3 రూ॥లు. ఎం ఓ చేయాలి...! ఫొటోలతో పాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.
దాసరివారి వీధి * విజయవాడ-2.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్నులు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి
అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)






నూతన యవ్వనం పొందండి. సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!!

హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత శీఘ్ర స్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట. సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్సకలదు
ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖి లాడ్జినందు
ఉ. 9.నుండి సా. 6—30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,
పార్కురోడ్, గుడివాడ - 521 301 ఫోన్ : 522 & 540.

త్వరలో విడుదల
ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి
మరో మరపురాని నవల
"సంసార స్వప్నం"
క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ-2.


ఒలింపిక్ టేప్ రికార్డర్
రు. 40/- లకే

చూడముచ్చటైన కేబినెట్‌లో బిగించబడినది. ఆటోస్టాప్, విం.ఐ.సి. కండెన్సర్, ఏ/సి-కవ్-బ్యాటరీ, ఆటో లీవర్ కంట్రోల్ గలవు. అదనపు స్పీకరు ఇయర్ ఫోన్ పాకెట్. మాసేల్సు ప్రమోషను పథకంలో రు. 40/- లకే పొందవచ్చును. అడ్వాన్సు అవసరంలేదు.
నేడే మీ ఆర్డరు పంపండి. ఏజంట్లుకూడా కావలెను.

OLYMPIC INDIA (WAP)
Sachdeva Market, Hamilton Road, DELHI-110006.


సుప్రభాతం

రేపోమాపో వచ్చేయటానికి సిద్ధంగా వుంది!"

"ఏం ఉద్యోగం?" అడిగింది వసుంధర.

"వీలాంటి అల్లరి పిల్లలకు పాఠాలుచెప్పే ఉద్యోగం!"

"అంటే!?"

"లెక్చరర్!"

ఆశ్చర్యపోయింది వసుంధర.

'చంద్రం వింత పెద్దవాడయ్యాడూ?... చంద్రం వాళ్ళ నాన్న ఆ ఊళ్ళోనే కుండలు చేసేవాడు. ఆ కుండల్ని పట్నంపంతలో అమ్ముతూ— ఆ సంపాదనతోనే ఒక్కగా నొక్క కొడుకు చంద్రాన్ని ఇంత పెద్దగా చదివించాడు. అలాంటి వాళ్ళు ఒకప్పుడు అసలు చదువుకుందుకు అర్హతలేని వాళ్ళుగా పరిగణించబడేవారు. కానీ ఇవాళ పదిమందికి చదువుచెప్పే అర్హతను గెలుచుకుంటున్నారు. మనిషికి కావలసిన వ్యక్తిత్వాన్నీ, సంస్కారాన్నీ ఇచ్చేది చదువు! అంతేకానీ కులమూ,మతమూ కానేకావు!'

అలా ఆలోచిస్తూ వుండిపోయింది వసుంధర.

"దేవుడి దర్శనం కోసం వస్తే దేవిగారి దర్శనం కూడా దొరికింది. అదృష్టవంతుణ్ణి. వస్తాను మరి! సాయంత్రం మళ్ళీ దేవాలయానికి వస్తాను. నువ్వు కూడా వస్తే— చిన్ననాటి కబుర్లు చెప్పుకుందాం!" అంటూ వెళ్ళిపోయాడు చంద్రం.

చిన్నతనంలో వసుంధరా — చంద్రం; ఆ వూళ్ళోనే కలిసి చదువుకున్నారు. దేవాలయం లోనూ, చెరువు పక్కన; జామతోటలోనూ కలిపి ఆడుకున్నారు—పాడుకున్నారు.

అప్పట్లో చంద్రం వింతో బాగా పాడే వాడు. స్కూల్లో ప్రతి మేష్టరూ పాఠం చెప్పడం మానేసి, చంద్రంచేత పాటలు పాడించుకుని వినేవారు. ఆ లేత వయసులో అతని గొంతు నాదస్వరం పలుకుతూంటే వింటూ పరవశించిపోయేది తను!

వాళ్ళ చిన్నతనం—దేవుడు నిజంగా వాళ్ళకు ప్రసాదించిన ఓ తియ్యనివరం! అప్పుడు తమ మధ్య హద్దులూ, సరిహద్దులూ వుండేవి కాదు. కులమతాల ప్రసక్తి వచ్చేదికాదు. అలకలూ, అరమరికలూ తెలిసేవి కాదు.

మరి ఇప్పుడూ?...

తమకు వయసొచ్చాక — తమ స్నేహానికి

అర్థం తెలిసొచ్చాక ఒకరి నొకరు ప్రేమించు కుంటున్నారని అర్థమయింది. దేవుడు మన సెందుకిచ్చాడో తెలిసొచ్చింది. మనసును మనసులోనే దాసుకోవటం కంటే—ఆ మనసును మరోమనసుకు అంకితమివ్వటంలోనే అర్థం, పరమార్థం వున్నాయని ఇద్దరికీ అవగాహన యింది.

చంద్రంతో మాట్లాడాలనీ — అతడి మాటలు వింటూ ఆ కళ్ళల్లో తాను కోరుకున్న వాటినెన్నిటినో చూసుకోవాలని ఆరాటపడింది వసుంధర.

ఆ సాయంత్రం జామతోటలో చంద్రాన్ని కలుసుకుంది. ఎంతసేపో, అతన్ని చూడాలనుకున్న ఆమె కళ్ళు సిగ్గుతో బరువుగా వాలిపోయాయి. ఏన్నో చెప్పాలనుకున్న అతని గొంతూ మూగవోయింది.

"చంద్రం..."— కొన్నిక్షణాల నిశ్శబ్దం తర్వాత ఆమె పిలుపు...

ఆరాధనగా చూశాడు చంద్రం ఆమెవైపు.

"ఇప్పుడు కూడా పాడుతున్నావా ?"— అడిగింది.

"ఎప్పటికీ పాడుతూనే వుంటాను...కానీ, నీ దగ్గరే, నా పాటకు పదిరెట్లు విలువ వస్తుందేమో అనిపిస్తుంది వసూ !"

"మరి ఒక్కపాట పాడవూ !"

"తప్పకుండా పాడతాను. చుట్టూ వున్న కొండల్లో ప్రతిధ్వనించేలా కాదు. నీ గుండెల్లో నిండిపోయేలా పాడతాను !" —

పాట ప్రారంభించాడు చంద్రం...
"జాబిలికెక్కడిదీ అందం,
వెన్నెలకెక్కడిదీ మనసు—
మచ్చలేని మణిదీపం
మనసిచ్చిన నెచ్చెలి — నీ రూపం..."

"ఎలావుంది పాట... ?"— పాట పూర్తయిన తర్వాత అడిగేడు.

"ఏమో... నాకేంతెలుసు ?"

"అదేం ?"

"నేమవింటేగా ? నీ పాట నన్ను ఏవో లోకాలకు తీసుకుపోయింది."

"అంతగా పొగిడితే నేను భరించలేను !" అంటూ ఆమె కళ్ళల్లోకి చూసేడు చంద్రం.

ఆమె కళ్ళల్లో తడి.

ఆశ్చర్యపోయాడు చంద్రం.

"ఏమిటి వసూ! ఎందుకా కన్నీరు?" అడిగేడు.




సమాధానం చెప్పలేక ఆమె పెదవులు కంపించాయి.

"చెప్పవా?" ఆమె భుజాలు పట్టుకుని కుదుపుతూ అడిగేడు.

"దేవుడు మనకీ శిక్ష ఎందుకు వేశాడు

## బాపూజీ బ్రతుకుతాడా!?

బ్రతుకుతాడు బ్రతుకుతాడు
అమరుడు మన బాపూజీ!
సందేహము వలదు మీకు
బాపూజీ బ్రతుకుతాడు!
చంపుకున్న మనమే మరి
బ్రతికింపగ సమర్థులము!
సంకల్పము కావాలి,
సంఘ బలము కావాలి,
సత్యబలము కావాలి,
నిత్యము శ్రమ చేయాలి!
సత్యదీక్షతో మనము
నిత్య దీక్షతో మనము
సత్యంతో సంఘంతో
సాధించెద మేదైనా!
సందేహము వలదు మీకు
గాంధీజీ బ్రతుకుతాడు!
చంపుకున్న మనమే మరి
బ్రతికింపగ సమర్థులం !

"హృదయం"

చంద్రం? మనిద్దరం కలిసి కష్టసుఖాలు పంచుకునే అదృష్టం లేదా?"

ఆమె కన్నీరు మరి ఆగలేదు. కట్టలు త్రెంచుకున్నాయి.

"ఏంచేస్తాం వసూ! సంఘాన్నిఎదిరించే శక్తి లేనివాళ్ళం. నేను ధైర్యం చేసినా మీ వాళ్ళు ఒప్పుకోవద్దూ?"

అతని ప్రశ్నలో ఆవేదన వుంది. కట్టుబాట్లనూ, సాంప్రదాయాల్నీ సృష్టించిన సమాజంపైన ద్వేషమూ వుంది.

ఆ ప్రశ్నకు బదులు చెప్పలేని వసుంధర—

"పొద్దుపోయింది. మరి వెడదాం!" అంటూ లేచింది.

రెండు నెలలు గడిచేయి—

ఉద్యోగరీత్యా చంద్రం మరో వూరు వెళ్ళిపోయాడు.

"మన ప్రేమ ఓటమిని అంగీకరించినా మన స్నేహం మాత్రం పవిత్రమైనది వసూ! ఎప్పుడైనా ఈ స్నేహితుడికి ఉత్తరాలు రాస్తూండు!" వెళ్ళే ముందు తన అడ్రస్ ఆమెకు అందిస్తూ అన్నాడు.

అతను వెళ్ళిపోయిన పది రోజులకే వసుంధర పెళ్ళికూతురయింది. పెళ్ళికొడుకు చంద్రంకాదు. రాజారావ్! పెళ్ళిచూపులనాడు రాజారావును చూసినపుడు మరోసారి చంద్రం జ్ఞాపకానికి వచ్చాడు. ఆ రాత్రి కలలో కూడా వచ్చి కన్పించాడు. కానీ తన కల చెదిరి

పోయింది. చందం పానంలోకి యివ్వడు రాజారావ్ రాబోతున్నాడు.

తనను ఓ యింటివాన్ని చేసి 'గుండెలమీద కుంపటి'ని దింపుకోవాలని అమ్మా నాన్నల తాపత్రయం మనసిచ్చిన మనిషి దూరం పోయినా ఎదురొచ్చిన జీవితంతో రాజీపడక తప్పటంలేదు

ఆ రోజే పెళ్ళి!

తాను పెళ్ళికూతురు హోదాలో రాజారావ్‌కి ఎదురుగా కూర్చుంది. ఇద్దరి మధ్యా అడ్డంగా వున్న తెల్లటి వస్త్రంలా వసుంధర మనసు శూన్యంగా వుంది. పెళ్ళి పందిరంతా ఒకటే సందడి అంతలోనే ఓ పక్కన కలకలం బైల్దేరింది రాజారావు తండ్రి కోపాలూ మిరియాలూ నూరుతూ — పెళ్ళిపీటలదగ్గరకు వచ్చాడు రాజారావ్ రెక్కపుచ్చుకున్నాడు.

"మంగళసూత్రం అవతల పారేసి — బయల్దేరు" అంటూ గర్జించాడు

తెలబోయిన రాజారావ్ — తండ్రి వైపు అయోమయంగా చూస్తుంటే—మాధవరావ్ గారు పరుగు పరుగున వచ్చి—ఆయన చేతులు పట్టుకున్నారు.

"ఇస్తానన్న లాంఛనాలు ఇవ్వందే — ఈ పెళ్ళి జరగదు!" - మాధవరావ్‌గారి చేతులు విదిలించుకుని — నిర్దయగా, తన కొడుకును లాక్కెళ్ళి పోయాడాయన.

'ఇలా జరుగుతుందా?' అని అంతవరకూ ఎప్పుడూ అనుకోని వసుంధర 'ఇలా ఎందుకు జరిగింది'— అని మాత్రం అనుకుంది పెళ్ళి పందిట్లో జనమంతా వెళ్ళి పోయినా — పీటల మీదనించి లేవలేక — నిస్సత్తువగా, నిస్సహాయంగా కూర్చుండిపోయింది.

'తన తండ్రి పెళ్ళికొడుకు తండ్రికి ఇస్తానన్న కట్నం సమయానికి ఇవ్వలేక పోయాడు అందుకే పెళ్ళి ఆగిపోయింది!" అనీ — ఆ పెళ్ళి పందిట్లో అంతకు ముందు అందరూ తన తండ్రి అసమర్థతను గురించి చెప్పుకున్న మాటలు ...

కానీ —

జీవితాంతం తనతో కష్టసుఖాలు పంచుకుందుకు సహధర్మచారిణిగా వస్తున్న భార్య కంటే - తన వంశాన్ని నిలపటానికి తొమ్మిది నెలల పాటు మరో జీవిని తనలో భరించి పునర్జన్మనిచ్చే ప్రసవవేదనను అనుభవించి తనను కని చేసే ఒక తల్లి కంటే— కట్నం డబ్బుకే విలువనిచ్చే మనిషి—ఓ మనిషేనా?...

ఆ రాత్రి పొద్దుపోయినా నిద్రపట్టలేదు వసుంధరకి.

"ఛీ...ఛీ...ఇంత అవమానం జరుగుతుందనుకోలేదు. ఒక్కవారం రోజులు గడువిస్తే —కట్నండబ్బు పువ్వుల్లో పెట్టి మరీ ఇచ్చేవాణ్ణి! అంతా మన దురదృష్టం!"— ప్రక్కగదిలోంచి తండ్రి మాటలు వినిపించాయి.

నిజమే! ... అంతా దురదృష్టం! ... ఎవరిది? తనదా? తనను కన్నవారిదా? తనను కాదని వెళ్ళిపోయిన రాజారావుదా?...

ఎవరిదైనాకావచ్చు! తాను మాత్రం దురదృష్టవంతురాలు కాకూడదు! ఆ దృఢనిశ్చయంతోనే లేచింది వసుంధర. అంతకు ముందు చంద్రం ఇచ్చిన అడ్రస్ తీసుకుంది.

పిరికివానిలా ఏలాంటి సాహసమూ చేయబోవటంలేదనీ, తన భవిష్యత్తును నిర్ణయించుకొనేందుకై తాను ఆ యింటి గడప దాటుతున్నట్లూ ఓ ఉత్తరం రాసి — తన పక్కమీద పెట్టి — భవిష్యత్తులో కనిపించే వెలుగుకోసం ఆ చీకటి రాత్రిలో — బయటకు నడిచింది వసుంధర.

మర్నాడు, తెల తెల వారుతూండగా — చంద్రం ఇంట అడుగు పెట్టింది. ఆశ్చర్యపోయాడు చంద్రం.

జరిగిందంతా చెప్పింది వసుంధర ...

"ఆడదానినైనా, ధైర్యంచేసి వచ్చాను చంద్రం! ఎందుకో తెలుసా! మన భవిష్యత్తు కోసం! జీవితాంతం నీ పాట వినటం కోసం ...ఇన్నాళ్ళూ తన పూజలు చేయించుకున్న శ్రీరామచంద్రుడే — నన్ను ఈ చంద్రం దగ్గరకు పంపించాడు. నీ పాదాల దగ్గర నాకింత చోటిస్తావా?" అడిగింది.

"తప్పు వసూ! పాదాల దగ్గర చోటు, పాతకాలంనాటి మాట! నీ కెప్పుడూ నా గుండెల్లో చోటుంటుంది వసూ! అవసరమైతే ఆడవాళ్ళు కూడా ధైర్యం చేయాలని, నువ్ వేసిన ముందడుగు చాటి చెబుతుంది!" ఆమెను తన హృదయానికి హత్తుకున్నాడు చంద్రం.

అతని కౌగిట్లో, తనివితీరని మనశ్శాంతి తనకా క్షణాన లభించినట్లు అనిపించింది వసుంధరకి

"ఈ క్షణం నించి మనిద్దరం ఒక్కటే వసూ! ఈ సంఘాలూ, సాంప్రదాయాలూ మన మధ్యకు ఇప్పుడింకరావు! మన జీవితంలో ఇకనుంచీ వచ్చేరాత్రులన్నీ శరద్రాత్రులు! ఉదయించే ఉదయాలన్నీ సుప్రభాతాలు!" అంటూ ఆమె కుడిచేతిని మెల్లిగా నొక్కాడు చంద్రం!

